నుకుతూర్పుగా కొన్ని మైళ్ళఅవతల ఒకమానవకళేబరం నదిలో దొరికిందని పత్రికలలో ప్రకటించ బడింది పోలీసులు హుటాహుటివెళ్ళి ఆ శవంతీసుకువచ్చి గుర్తుపట్టారు అది క్విల్ప్ది

కిట్ విడుదలయికొన్ని వారాలు గడిచినాయి అంతా బాగానే ఉన్నప్పటికి తమయజమాని, నెల్ కనిపించలేదన్న విచారం అతనికి ఉంటూనేఉన్నది వారిఇల్లు చూచినప్పుడల్లా అతనికి దుఃఖంపొర్లుకు వస్తున్నది

ఇలాఉండగా ఒకనాడు ఏబెల్ కి అతని తమ్మునివద్ద నుంచిఉత్తరం వచ్చింది ఆతమ్ముడు పశ్చిమరాష్ట్రంలో ఒకగ్రామంలో ఉంటున్నాడు ఆ గ్రామంలోనే ఉపాధ్యాయుడు, నెల్, తాత ఉంటున్నదికూడాను నెల్ అంటే ఆగ్రామంలో అందరికీ చాలా అభిమానము ఏబెల్ తమ్ముడికిమరీను అతడు ఆ ఉత్తరంలో నెల్ సంగతి వ్రాశాడు ఆ గ్రామంలోఅందరూ ఆ అమ్మాయిని దేవకన్యఅంటారని వ్రాశాడు

ఆఉత్తరాన్ని ఏబెల్ కిట్ కి చూపించాడు కిట్ ఆనందంతో గంతులువేశాడు ఆ మరుక్షణమే నెల్ కోసం తాతకోసం ఇంకాఅన్వేషిస్తున్న "ఆగంతుకుని" వద్దకు పోయి ఈవార్తచెప్పాడు ఆ ఆగంతుకుడు ఎంతో సంతోషించాడు నెల్ తాతకి తనుతమ్ముణ్ణన్న సంగతి అందరికిచెప్పాడు

ఆమరునాడు ఏబెల్, కిట్ ఆయన ఆగ్రామంవెళ్ళారు అంతా కలుసుకొని మహదానందం పొందారు అందరిలోకి ఎక్కువ ఆనందం పొందినవాడు కిట్ ★

(అయిపోయింది)

# మాటలునేర్చిన గిత్తదూడ

## గుత్తా బాపినీడు చౌదరి

ఒక గ్రామంలో వెంకయ్య అనే ఒక రైతు ఉన్నాడు అతడు చాలా మంచివాడు అతనికి వయస్సుమళ్ళినా పెళ్ళి కాలేదు అతనికి ఒక గిత్తదూడఉన్నది ఆ దూడే అతనికి సర్వము "ఈ దూడను ఇంతఅందముగా సృష్టించిన దేవుడు దానికి నోటిమాట కూడ ఇవ్వకూడదు?" అని వెంకయ్యకు ఆలోచనకలిగింది అది అసాధ్యమయిన విషయమని తెలిసికూడా ఏదయినా ఒక ఉపాయం ఉండకపోతుందా అని సలహాకోసమై శరభయ్య దగ్గరకువెళ్లాడు

శరభయ్య వెంకయ్యకోరిక విని 'వెంకయ్యగారూ! మీకు పిచ్చిఎత్తలేదుగదా? దూడమాట్లాడాలా? ఏమి కోరికండీమీది! ఎవ్వరన్నా వింటే నవ్వుతారు, ఊరుకోండి" అని మెత్తగా చివాట్లుపెట్టాడు వెంకయ్య సిగ్గుతో తలవంచుకొని అప్పటికి యింటికివచ్చాడు కాని ఆ ఆలోచన బుఱ్ఱలో తొలుస్తూనే ఉన్నది

సాధులదగ్గర, యోగుల దగ్గర రకరకాల మహిమలు ఉంటాయని చెప్తుంటారుకదా, అలా హిమాలయాలలోకి వెళ్ళి భక్తితోకోరుకుంటే ఏసాధువైనా కనికరించకపోతాడా అని ఒకనాడు వెంకయ్యకి తోచింది వెంటనే హిమాలయాలకి ప్రయాణంకట్టాడు కంటికి కనిపించిన ప్రతిసాధువు కాళ్లుపట్టుకొని ప్రబతిమిలాడాడు చివరికి ఏలాగైతేనేం వెంకయ్య చేసుకొన్నపుణ్యం కొద్దీ ఒకసాధువుకనిపించి వెంకయ్య కోరిక తీర్చటానికి అంగీకరించాడు ఆసాధువు ఒకమూలికతీసి వెంకయ్యకిఇచ్చి దూడకి తినిపించమని, వెంటనే దానికి మాటలు వస్తాయని చెప్పాడు

వెంకయ్య సంతోషంగా ఇంటికి వచ్చాడు, దూడ వెంకయ్యను చూడగానే జాలిగా సంతోషంతో అరిచింది "పాపం! ఇన్నాళ్ళనుంచి కనిపించలేదని ఎంత బాధపడిందో కదా!" అనుకొని, ఇకమీదట నీవు హాయిగా మాట్లాడుతావు, నీమనసులో ఉన్నదంతా చెప్పగలుగుతావు" అంటూ ఆమూలికతినిపించాడు

ఆ దూడ వెంటనే నోరువిప్పి "ఇన్నాళ్ళనుంచి ఎక్కడికి వెళ్లారు?" అనిఅడిగింది

వెంకయ్య ఉబ్బిపోయి సంగతి అంతాచెప్పాడు "ఎండలో తిరగక హాయిగావెళ్లి పాకలోపడుకో" అని తలదువ్వి చెప్పాడు

"అయ్యా! మీరు ఇంట్లో హాయిగా పరుపుమీద పడుకోవటంవల్ల మీకు తెలియటంలేదు, ఆ ఎండుగడ్డిమీద పడుకొంటే తెగగుచ్చుకుంటున్నది. కాబట్టి మీ పరుపు ఒకటికాస్త పాకలో వేయిద్దురూ" అన్నది గిత్తదూడ

'ఓసినీ! ఎన్నిమాటలు నేర్చావే



"ఏయ్, నేను డిటెక్టివ్ ని!"

## ★ మాటలునేర్చిన గిత్తదూడ ★

ఈసంగతి ఊళ్లోవాళ్లకి తెలిస్తే దృష్టి తగులుతుంది. పదపద' అంటూ దూడనుదొడ్లోకి తీసుకెళ్లి కట్టి వేశాడు.

వెంకయ్యఆకలిగాఉండి భోజనం చేస్తూఉండగా 'ఏమంటోయ్! వెంకయ్యగారు'అని పిలిచిందిదూడ.

'ఏమిటే!' అంటూ వచ్చాడు వెంకయ్య.

'ఏమయ్యా! పెడమనిషి! నీ వొక్కడివే భోజనం చేసేవాడవను కున్నావా! మేమంతామట్టిలో కలవ వలసిందేనా? ఏమయ్యా నీన్యాయ బుద్ధి! కొద్దిగా కుడితి, తెలగపిండి పట్టుకురా' అని దూడఆజ్ఞాపించింది.

వెంకయ్యమారు మాట్లాడక దానికోరిక తీర్చాడు.

'ఇదిఏమిటయ్యా కుడితిలో నీళ్లు ఎక్కువ పోసుకొచ్చావు? కుడితి లో ఒట్టిచిట్టు వేయగానే సరిపోయిం దనుకున్నావా? కాస్త దోస బీర, ఆనపకాయ ఏదోముక్కలు తరిగి వేయి. రుచిగిచి ఏమీ అక్కర్లేదా?' అని దులపరించింది వెంకయ్యను దూడ. వెంకయ్య తెల్లబోయాడు. చచ్చినట్టు చెప్పిన పనులన్నీ చేశాడు.

ఈ విధంగా ఆగిత్త వెంకయ్యను ప్రతివిషయములోను సాధించటము మొదలుపెట్టింది.

ఒకరోజున వెంకయ్య మామూలుగా నిద్రపోతుండగా 'ఏమయ్యా! వెంకయ్య గారూ! దోమలుకుట్టి చస్తున్నా' అని గిత్తదూడ కేక వేసింది. నిద్రాభంగమై వెంకయ్య కోపంతో కర్రపుచ్చుకొని వచ్చి బడితపూజ చేయసాగాడు. గిత్త ఆదెబ్బలుపడలేక 'రామయ్యగారు! సీనయ్యగారూ! పుల్లయ్యగారూ! రక్షించండిబాబో చంపేస్తున్నాడు' అని అరిచింది.

ఇరుగుపొరుగు వాళ్లు ఏదొంగో పడి, వెంకయ్యను చంపేస్తున్నాడనుకొని తలొక కర్రపుచ్చుకొని చీకటిలో తెలియక దూడను బాదుతున్న వెంకయ్యను నెత్తిమీదు ముక్కలయ్యేటట్లు తగిలించారు.

'చచ్చానురోబాబో' అంటూ వెంకయ్య గిలగిల కొట్టుకున్నాడు.

'చచ్చావా? చావు' అన్నది కోపంగా గిత్తదూడ. ఇరుగుపొరుగులు సంగతంతా తెలుసుకొని వెంకయ్య దెబ్బలకు కట్లు కట్టారు.

దెబ్బలు తగ్గినవెంటనే వెంకయ్య మళ్ళీ హిమాలయా పర్వతాల వైపుపరుగెత్తాడు. ★